**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 05 డిసెంబర్, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : ఆర్ఎస్ఎస్ సంస్థలకు దేవాలయ పునర్నిర్మాణ బాధ్యతలు అప్పగించే నిర్ణయం ఉపసంహరించాలని కోరుతూ...**

**అయ్యా!**

ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి శ్రీ కొట్టు సత్యనారాయణ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 1400 దళితవాడలలో ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా దేవాలయాలు నిర్మించుతున్నట్లు ప్రకటించారు. అందులో 340 దేవాలయాల నిర్మాణ బాధ్యతలను ఆర్ఎస్ఎస్ ప్రోత్సాహంతో నడుస్తున్న సంస్థ అయిన సమరసత ఫౌండేషన్‌కు అప్పగిస్తునట్లు ప్రకటించారు. ఒక్కొక్క దేవాలయానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కూడా తెలిపారు. సమరసత తరహా సంస్థలు ఘర్‌వాపసి పేరుతో వివిధ దళితవాడలలో, కాలనీలలో వివిధ మతాల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. మత సమరస్యానికి విఘాతం కలిగిస్తున్నది. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపికి ఉపకరించే రీతిలో పనిచేస్తున్నాయి.

ఇటువంటి పరిస్థితుల్లో సమరసతా ఫౌండేషన్ లాంటి సంస్థలకు ప్రభుత్వ నిధులను కేటాయించి, దేవాలయాల నిర్మాణ బాధ్యతలు అప్పగించటం ఆక్షేపనీయం, అభ్యంతరకరం కూడా. ధార్మిక సంస్థ అయిన టిటిడితో వారికి లంకె పెట్టడం ప్రమాదకరం. మత ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ, లౌకిక స్ఫూర్తికి భిన్నంగా పనిచేస్తున్న సంస్థలకు ప్రభుత్వం తోడ్పాటు అందించడం, ప్రభుత్వ నిధులను కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం. ఒకవైపున సామాజిక న్యాయానికి, రాజ్యాంగ విలువలకు, లౌకికవాదానికి కట్టుబడి ఉంటామని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఈ విలువలను కాలరాస్తున్న ఆర్ఎస్ఎస్ దాని ప్రోత్సాహ సంస్థలకు ప్రభుత్వ నిధులు కేటాయించడం, దేవాలయ నిర్మాణ బాధ్యతలు అప్పగించడం అభ్యంతరకరం.

ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి సమరసత ఫౌండేషన్‌కు దేవాలయ నిర్మాణ బాధ్యతలను అప్పగించే నిర్ణయాన్ని, ఉత్తర్వులను ఉపసంహరించవలసిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి